

నూతన జోష్

- జిల్లావాసుల్లో సరికొత్త ఉత్సాహం
- అంతటా సందడి వాతావరణం
- కలిసిరావాలని కోరుకుంటున్న ప్రజలు

పార్వతీపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి)/సాలూరు రూరల్: కాలగర్భంలో మరో సంవత్సరం కలిసిపోయింది. 2023కు వీడ్కోలు చెబుతూ..2024కు ఘన స్వాగతం పలికేందుకు జిల్లావాసులు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. గతానికి బైబై చెబుతూనే కొత్త సంవత్సరంపై కోటి ఆశలు పెట్టుకున్నారు. సోమవారం నుంచి ప్రారంభమవుతున్న నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలని జిల్లా ప్రజలు భగవంతుడిని ప్రార్థిస్తున్నారు. ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో అన్ని వర్గాల వారు బాగుండాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని, జిల్లా మరింతగా అభివృద్ధి చెందాలని మన్యం వాసులు ఆశిస్తున్నారు. కొన్నిచోట్ల యువత ఆదివారం అర్ధరాత్రి కేక్‌లను కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. క్రైస్తవులు చర్చిలు, ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొత్తంగా నూతన ఏడాది అన్ని రకాలుగా కలిసి రావాలని జిల్లావాసులు కోరుకుంటున్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మరోవైపు జిల్లాలో వివిధ వ్యాపారాలు ఊపందుకున్నాయి. ఈ మేరకు మార్కెట్లో పుష్పగుచ్ఛాలు, స్వీట్స్, పండ్ల దుకాణాలు కిటకిటలాడాయి. కేక్ షాపులు కూడా కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. వివిధ ఆకారాల్లో వాటిని విక్రయించారు. వాటిని అర్ధరాత్రి కోసి ఆంగ్ల నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. మరోవైపు ఆపిల్, ఆరెంజ్ పండ్లు, శీతలపానియాలు, 2024 డైరీల విక్రయాలు జోరుగా సాగాయి. ఇదిలా ఉండగా డిసెంబరు 31 ఆదివారం కావడంతో మాంసాహార హోటల్స్‌కు డిమాండ్ పెరిగింది. దీంతో హోటల్స్ బిర్యానీ తదితర వాటికి ఆఫర్స్ ప్రకటించాయి. మద్యం దుకాణాల్లోనూ జోరుగా విక్రయాలు సాగాయి. నూతన సంవత్సరం సందర్భంగా అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు సాగాయి.


షాపుల్లో ఫ్లవర్ బొకేలు, పూలు


సాలూరు, పార్వతీపురం మార్కెట్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న పండ్లు, కేకులు

జిల్లా వాసులకు కలెక్టర్ శుభాకాంక్షలు



పార్వతీపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు కలెక్టర్ నిశాంత్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. 2024 సంవత్సరంలో జిల్లా ప్రజలకు అంతా మంచి జరగాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆకాంక్షించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారు లు, సిబ్బంది సహకరించాలని కోరారు. నూతన సంవత్సరంలో 'మన్యం' ప్రగతి పథంలో పయనించేందుకు తోడ్పడాలన్నారు.

హామీలు నెరవేర్చాల్సిందే..

- ఆటపాటలతో అంగన్‌వాడీల ఆందోళన

బెలగాం/సాలూరు/పాలకొండ/కురుపాం, డిసెంబరు 31: వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. జిల్లాలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు ఆదివారం జిల్లావ్యాప్తంగా వారు ఆటపాటలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని నినాదాలు చేశారు. పార్వతీపురం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు స్కిప్పింగ్, బంతితో ఆటలాడుతూ నిరసన తెలిపారు. అనంతరం సర్కారుకు వ్యతిరేకంగా ఆలపించారు. చిరుద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తు న్నారని ఆవేదన చెందారు. రోజుకో విధంగా నిరసన తెలుపుతున్నా.. సీఎం జగన్ స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం ఆగదని అంగన్‌వాడీల సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. ఇక సాలూరు జాతీయ రహదారిపై ఖోఖో, కబడ్డీ ఆడి అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో అంగన్‌వాడీల దీక్షా శిబిరం వద్దకు ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర చేరుకుని వారితో మాట్లా డారు. అంగన్ వాడీల సమస్యలపై త్వరలో ప్రభుత్వం స్పందించ నుందని తెలిపారు. పాలకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద రంగుల ముగ్గులు వేసి, ఆటపాటలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కురుపాంలోనూ అంగన్‌వాడీలు ఆటపాటలు, నృత్యాలతో నిరసన తెలిపారు. గరుగుబిల్లిలో కోలాటంతో నిరసన ప్రదర్శన చేపట్టారు. వారికి ప్రజా సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు.


పార్వతీపురంలో...


సాలూరులో..


పాలకొండలో..

ప్రభుత్వానికి బుద్ధి రావాలని..

- పారిశుధ్య కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

పార్వతీపురం టౌన్/సాలూరు రూరల్/పాలకొండ, డిసెంబరు 31: తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తోన్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి రావాలని పారిశుధ్య కార్మికులు నినదించారు. ఈ మేరకు ఆదివారం పార్వతీపురంలో వారు ఇంజనీరింగ్ విభాగం కార్మికులతో కలిసి అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. స్థానిక పాతబస్టాండ్ కూడలి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాదయాత్ర సమయంలో సీఎం జగన్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మె ఉధృతం చేస్తామన్నారు. సాలూరులోనూ మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో ర్యాలీ చేశారు. పాలకొండలో పారి శుధ్య కార్మికులు ఒంటి కాలిపై నిల్చొని నిరసన తెలిపారు. సీఐ టీయూ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యీస్ ఫెడరేషన్ నేతలు పాల్గొన్నారు.


పార్వతీపురంలో అర్ధనగ్న ప్రదర్శనతో ర్యాలీగా వెళ్తున్న పారిశుధ్య కార్మికులు


సాలూరులో ర్యాలీ చేస్తున్న కార్మికులు


పాలకొండలో ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలియజేస్తున్న దృశ్యం

డప్పులు వాయించి.. ఆలపించి..

- వినూత్నంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

బెలగాం, డిసెంబరు 31: తమ సమస్యలపై సర్కారు స్పందించాలని సమగ్ర శిక్ష అభి యాన్(ఎస్ఎస్ఏ)ఉద్యోగులు నినదించారు. ఆదివారం కలెక్టరేట్ వద్ద శిబిరంలో డప్పులు వాయించి.. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆలపించి వినూత్నంగా నిరసన తెలిపారు. సమ్మెలో ఉన్న ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, కక్ష పూరిత చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఒకటో తేదీన వేతనం ఇవ్వా లని, ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు.



గంజాయి రవాణాపై నిఘా

- విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ


పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఐజీ

కొమరాడ, డిసెంబరు 31 : విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి రవాణాపై ప్రత్యేకంగా నిఘా పెట్టామని డీఐజీ హరి కృష్ణ తెలిపారు. ఆదివారం కొమరాడ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. గంజాయి రవాణా అదుపులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం పట్టుబడుతున్న గంజాయి ఒడిశా నుంచి వచ్చిందేనని తెలిపారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, సెల్ టవర్ల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. విశాఖ రేంజ్ పరిధిలో నక్సల్స్ కార్యక్రమాలు లేవని చెప్పారు. ఏవోబీ సరిహద్దులో నిరంతరం కూంబింగ్ జరుగుతుందని వెల్లడించారు. గతంతో పోలిస్తే నేరాలు, ప్రమాదాలు తక్కువగా నమోదైనట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ మురళీధరన్, పార్వతీపురం సీఐ స్వామినాయుడు, తదితరులు ఉన్నారు.

కదలని గజరాజులు

భామిని: మండలాన్ని గజరాజులు వీడడం లేదు. శనివారం రాత్రి నాలుగు ఏనుగులు భామిని ప్రధాన రహదారి పక్కనున్న పొలంలో 32 ధాన్యం బస్తాలను చిందరవందర చేశాయి. అనంతరం అవి వంశధార నది వైపు వెళ్లాయి. ఆదివారం ఉదయం తిరిగి భామిని సమీపంలోని చెరకు తోటలోకి చేరుకుని తిష్ఠ వేశాయి. దీంతో పరిసర ప్రాంతవాసులు బెంబేలెత్తిపోతు న్నారు. గజరాజులను ఈ ప్రాంతం నుంచి తరలించాలని, ధాన్యం బస్తాలు నష్టపోయిన వారికి పరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఐదుగురు ప్రస్తుతం ట్రాకర్స్ ఏనుగుల సంచారాన్ని పర్యవేక్షిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ సిబ్బంది సూచిసున్నారు.


భామిని చెరకు తోటల్లో సంచరిస్తున్న ఏనుగులు

ప్రజలకు నిస్వార్థ సేవ చేసేది టీడీపీయే

● భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు

విజయనగరం రూరల్, డిసెంబరు 31: టీడీపీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు విజయ నగరం నియోజకవర్గంలో జరుగుతున్న 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం ఆదివారం 37వ డివిజన్‌లో జరిగింది. ఆ డివిజన్ ఇన్‌చార్జి కంది మురళీనాయుడు, కంది శమంతకమణితో పాటు, టీడీపీ నగర నాయకుడు రాజుతో పాటు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి అదితీ గజపతిరాజుకి ఘన స్వాగతం పలికారు. 37 వ డివిజన్ పరిధిలోని బీసీ కాలనీలో అదితి గజపతిరాజు ఇంటింటికీ వెళ్లి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నగరంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● నగరంలో 43 వ డివిజన్‌లో వైసీపీలో ఉన్న పడాల పుష్ప, పడాల ఆదినారా యణతో పాటు 50 కుటుంబాలు వారు ఆదివారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరిని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అదితీ గజపతిరాజు స్వాగతించారు. ఈ సంద ర్భంగా పడాల పుష్ప, పడాల ఆదినారాయణ మాట్లాడుతూ, నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్లిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమని నమ్మి, టీడీపీలో చేరామన్నారు. పార్టీలోకి వచ్చిన వారితో అదితీ గజపతి రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయతీరాలకు చేర్చేందుకు అంద రూ కృషి చేయాలన్నారు. నగర నాయకులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


విజయనగరంలో అదితి ఆధ్వర్యంలో...


సీతానగరంలో విజయచంద్ర ప్రచారం


గజపతినగరం: కేఏ నాయుడు ఆధ్వర్యంలో..

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

సీతానగరం: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేటలో టీడీపీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు బి.సీతారాం, పి.మోహనరావు, ఎం.సూర్యనారాయణ, జి.సింహాచలం, బి.సింహాచలం, క్లస్టర్ ఇన్‌చార్జి ఎస్.రాంబాబు, జి.బాబ్జీ పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలను నిలదీయాలి

గజపతినగరం: ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు పాల్పడుతున్న అవినీతి అరాచకాలపై ప్రజలు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఏ నాయుడు అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పురిటిపెంట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎ.లక్ష్మునాయుడు, రాష్ట్ర నాయకులు పీవీవీ గోపాలరాజు, ప్రదీప్‌కుమార్, వేమలి చైతన్యబాబు తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


తిరుపతిరావు

రామభద్రపురం: రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతి నాయుడు అన్నారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని ఆరో పించారు. ముఖ్యంగా యువత ఉపాధిలేక ఎన్నో ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని, రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత చూపుతున్నా రన్నారు. ఇటువంటి తరుణంలో తెలుగుదేశం కార్యకర్త లంతా సైనికుల్లా పనిచేసి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 30 సంవత్స రాలు వెనక్కు నెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్ర బాబునాయుడు గెలుపొందుతారని ఆయన జోష్యం చెప్పారు.

'ఆ ప్రకటనతో మాకు సంబంధం లేదు'

సాలూరు రూరల్: సమగ్ర ఉద్యోగులకు వివిధ క్యాడర్ల ఉద్యోగులకు వివిధ స్కేల్ ఇవ్వాలని ఏపీటీఎఫ్ డిమాండ్ ప్రకటనతో సమగ్ర ఉద్యోగుల ఉద్యమ నాయకత్వానికి ఎటువంటి సంబంధం లేదని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు బంకురు జోగినాయుడు స్పష్టం చేశారు. ఆయన సాలూరు పెన్షనర్స్ భవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమగ్ర ఉద్యోగులు పట్టు వీడకుండా ఈనెల 20 నుంచి సమ్మె చేస్తున్నారని చెప్పారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సి పోయి బెదరింపులకు దిగడం సరికాదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి 11వ వేతన పేస్కేల్ ప్రకారం వేతనాలివ్వాలని ఏపీటీఎఫ్ కోరిందన్నారు. ఈ ప్రకటనపై కొందరు మనస్తాపం చెందడం గమనించి చింతిస్తున్నామన్నారు. ఈ ప్రకటనకు ఉద్యమ నాయకత్వానికి సంబంధం లేదని తెలిపారు. తాము 11వ పీఆర్సీ ప్రకారం సాంకేతిక పరంగా లెక్కలు కట్టి రూపొందించి డిమాండ్ చేశామన్నారు. ఉద్యోగుల డిమాండ్లు సత్వరమే ఆమోదించాలని, ఎమ్మెల్సీల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వంగపండు రాజేంద్రప్రసాద్, చింతల ఎల్లంనాయుడులచే ఏపీటీఎఫ్ వాల్ క్యాలెండర్, డైరీ, జీవో పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నేతలు లావుడి వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో రారవే సమావేశం

రాజాం: సమస్యలను ప్రతిబింబించే రచనలను సమాజం అభినందిస్తుందని ప్రముఖ సాహితీవేత్త పొదిలాపు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాజాంలో రాజాం రచయితల వేదిక(రారవే) 107వ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చింతకింది శ్రీనివాసరావు రచించిన మున్నీటి గీతాలు అన్న నవలపై ముఖ్యప్రసంగం చేశారు. సమావేశంలో వేదిక నిర్వాహకుడు గార రంగనాథం, రౌతు గణపతిరావునాయుడు, ఒమ్మి రమణమూర్తి, మక్క అప్పలనాయుడు, పెంకి చైతన్యకుమార్, పెంకి దయానిధి నాయుడు, ఆల్తి మోహనరావు, పడాల కవీశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు


గురుకుల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన మల్లి సీవోఈ విద్యార్థులు

సీతంపేట: పికోనవలసలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి గురుకుల క్రీడా పోటీల్లో మల్లి సీవోఈ (కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్) విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. కబడ్డీలో మొదటిస్థానం, ఖోఖోలో రెండోస్థానం నిలిచారని చెప్పారు.ఈమేరకు విద్యార్థులకు ఐటీడీఏ పీవో కల్పనాకుమారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు మంగవేణి, ఉప విద్యాశాఖాధికారి లిల్లీరాణి అభినందించారు.

మొక్కజొన్న సాగుపై రైతుల మక్కువ


ఆరికతోటలో సాగుచేస్తున్న మొక్కజొన్న

రామభద్రపురం, డిసెంబరు 31: మండలంలో మొక్కజొన్నసాగుపై రైతులు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే పంటగా ఈ ప్రాంతంలో మొక్కజొన్న సేద్యం చేస్తున్నారు. ఆరికతోట, బూసాయవలస, నాయుడువలస, మర్రివలస, చింతలవలస గ్రామాల్లో ఈ మొక్కజొన్న సాగు అధికంగా ఉంటుంది. ఇక్కడ పండిస్తున్న మొక్కజొన్నకు మంచి మార్కెట్ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాలకు తీసుకువెళుతున్నారు. తక్కువ వర్షాధారం కలిగిన పంటగా మొక్కజొన్నను ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు. ఏడాదికి మూడుసార్లు చొప్పున ఈ పంటను సాగుచేస్తున్నారు. ముఖ్యంగా వరిపంట అయిన వెంటనే మొక్కజొన్నను ప్రధాన పంటగా ఎంచుకుంటున్నారు. చీడపీడలు కూడా తక్కువగా రావడంతో ఈ పంటపైనా ఎక్కువగా రైతులు దృష్టి సారిస్తున్నారు. మార్కెట్‌లో కూడా మొక్కజొన్నకు మంచి గిరాకీ ఉండడంతో ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు.

85 శాతం నవరత్నాలన్నీ మోసాలే

సాలూరు: జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాలు 85 శాతం నవ మోసాలయ్యాయని టీడీపీ ఇన్‌చార్జి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. తన నివాసం వద్ద ఆదివారం నవరత్నాలు నవ మోసాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ కేవలం అధికారం కోసం ప్రజలకు హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత 85 శాతం హామీలు అమలు చేయటంలో ఫెయిల్ అయ్యారన్నారు. మొత్తం హామీలు 199 ఇస్తే అందులో కేవలం 17 మాత్రమే అమలు చేశారని 73 పాక్షికంగా అమలయ్యాయని, 109 అస్సలు అమలు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, పరమేష్, బాలాజీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సంధ్యారాణి

మరోసారి అసమ్మతి స్వరం

● కొత్తవలసలో సమావేశమైన ఎస్.కోట వైసీపీ నాయకులు

● స్థానికునికే టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ ● సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న నెక్కల నాయుడు బాబు, హాజరైన నాయకులు

కొత్తవలస, డిసెంబరు 31: శృంగవరపుకోట నియోజకవర్గంలో అధికార పార్టీలో మరోసారి అసమ్మతి స్వరం వినిపించింది. ఈసారి స్థానికునికే పార్టీ టిక్కెట్ ఇవ్వాలనే నినాదం తెరపైకి వచ్చింది. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలనే నినాదాన్ని తీసుకొచ్చి అప్పట్లో సాధించుకున్నారు. ఆ తరువాత ఇప్పటి వరకు స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలన్న డిమాండ్ రాలేదు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం వైసీపీ టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలని శనివారం రాత్రి ప్రస్తుత శాసన సభ్యుడు కడుబండి శ్రీనివాసరావుకు వ్యతిరేకంగా కొత్తవలసలో సమావేశమైన నాయకులు తీర్మానం చేశారు. ● వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేసిన తిరుమల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను రఘురాజు దంపతులకు సన్మానం ఏర్పాటు చేశారు. కొత్తవలసలోని కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు కార్యాలయంలో శనివారం రాత్రి 7 గంటల నుంచి 10 గంటల వరకు సమావేశమయ్యారు. స్థానిక నేతకే ఈసారి టిక్కెట్ ఇస్తే గెలిపించుకుని తీసుకువచ్చి జగన్మోహన్‌రెడ్డికి బహుమతి(గిఫ్టు) గా ఇస్తామని తీర్మానం చేశారు. ప్రస్తుత శాసన సభ్యుడు కడుబండిశ్రీనివాసరావుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, తాము ఎంత కష్టించి పని చేసినా ప్రయోజనం ఉండే అవకాశాలు లేవని కొంతమంది నాయకులు బహిరంగానే అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో వైసీపీ నుంచి ఎవరిని పోటీలో ఉంచినా విజయం సాధించడం జరిగిందని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేనందున స్థానికుడు ఉంటే తప్ప విజయం సులువు కాదన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్థానికునికే టిక్కెట్ ఇవ్వడం సమంజసమని, తనకు టిక్కెట్ ఇవ్వాలని అడగడం లేదని, నియోజకవర్గానికి చెందిన ఏ మండలానికి చెందిన నాయకునికి ఇచ్చినా అందరం కలిసి కట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఇదే విషయాన్ని తాను అధిష్టానం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. సమావేశానికి వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జి నవరత్నాల కార్యక్రమ వైస్ చైర్మన్ అంకం రెడ్డి నారాయణ మూర్తి, పార్టీ పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ మెరపల సత్యన్నారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి గుడివాడ రాజేశ్వరరావు, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వైస్ ఎంపీపీ మేలాస్త్రి అప్పారావు, ఎంపీటీసీ బాబి, ఎస్ కోట ఎంపీపీ సొండి సోమేశ్వరరావు, వైసెంపీపీ ఇందుకూరి సుధారాజు, వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజలకు రూ. 1074 కోట్లు ఇచ్చాం

● 'గడప గడపకు..' ముగింపు సభలో మంత్రి బొత్స సత్యనారాయణ


మాట్లాడుతున్న మంత్రి బొత్స

బొబ్బిలి, డిసెంబరు 31: బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ పలు ప్రభుత్వ పథకాల కింద ఏకంగా రూ. 1074 కోట్లు ఇచ్చాం అని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయ ణ అన్నారు. మండలంలోని పక్కి గ్రామంలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సభను ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొత్స మాట్లాడుతూ సామాన్యులు హాయిగా పడుకొని ధైర్యంగా ఉంటున్నారంటే అది జగన్ పాలన మహత్యమని, అందరూ ఆత్మగౌరవం కాపాడుకోవాలని, ఇంకొకరి దగ్గర గౌరవాన్ని తాకట్టు పెట్టవద్దన్నారు. చంద్రబాబు మళ్లీ జనంలోనికి 20 సంవత్సరాల విజన్ అనుకుంటూ వస్తున్నాడని, గత ఐదేళ్ల పాలనలో ఏమి చేశాడో చెప్పాలని, అప్పుడు ఆయన అనుభం ఏమైందని ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు తదితరులు ప్రసంగించారు. మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, నాలుగు మండలాల ఎంపీపీలు శంబంగి లక్ష్మీ వేణుగోపాలనాయుడు, చొక్కాపు లక్ష్మణరావు, నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీలు సంకిలి శాంతకుమారి, పెద్దింటి రామారావు, అప్పికొండ సరస్వతి, గర్భాపు రామారావు, వేణుగోపాలనాయుడు, శ్రీకాంత్, ఇంటి గోపాలరావు, తమ్మిరెడ్డి దామోదరరావు, రేజేటి విస్సు, బొద్దల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


చిన్నారుల ప్రదర్శనలు

బొబ్బిలి: స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం రాత్రి యంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. శాస్త్రీయ నృత్యాలు, కామెడీ స్కిట్స్, సినిమా పాటలు, పౌరాణిక ఏకపాత్రాభినయం, కోలాటం తదితర ఆటపాటలతో ఉర్రూతలూగించారు. కళాభారతి ప్రతినిధులు కర్రి సత్యనారాయణ, పుల్లెల శ్రీనివాసరావు, మింది విజయమోహనరావు, కృష్ణదాసు, రాముద్రి గోవిందరావు తదితరుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఎస్.కోటలో చదవడం నాకిష్టం

శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట శాఖగ్రంథాలయంలో ఆదివారం లైబ్రేరియన్ శ్రీధర్ ఆధ్వర్యంలో చదవడం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు రకరకాల ఆటలు ఆడించారు.

ఆట విడుపు కోసం ఆత్మీయ సమావేశం


న్యాయవాదులతో న్యాయాధికారి విజయచంద్ర

కొత్తవలస, డిసెంబరు 31: న్యాయవాదులు ఆట విడుపుకోసం ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎస్. విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం కొత్తవలస న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రాజపాత్రునిపాలెం గ్రామ సమీపంలోని విన్నకోట రాజేష్ మామిడితోటలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన న్యాయమూర్తి విజయచంద్ర మాట్లాడుతూ ఎప్పుడూ పనిఒత్తిడిలో ఉండే న్యాయవాదులకు ఇటువంటి ఆత్మీయ సమావేశాలు ఆట విడుపుగా ఉంటాయన్నారు. న్యాయవాదులు అందరూ కలసి ఒక చోట చేరి తమ మనస్సులోని భావాలను ఒకరితో ఒకరు చెప్పుకుని ఆనందంగా గడపడం వల్ల హాయిగా ఉంటుందన్నారు. న్యాయవాద సంఘం అధ్యక్షుడు కె.మహేశ్వరరావు, కార్యదర్శి ఎంవీఎస్ గిరిబాబు, సీనియర్ న్యాయవాదులు గొడుగుల మహేంద్ర, సీహెచ్ రామచంద్ర ప్రసాద్, కేహెచ్ రాజారావు, డీఎస్‌రాజు, గాలి ఈశ్వరరావు, డీ.శివ ప్రసాద్ మహిళా న్యాయవాదులు డీవీఎల్‌దేవి, లత, ఉమాదేవి పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాల ప్రదర్శన


జెండా ఊపుతున్న ఆర్డీవో సాయిశ్రీ

బొబ్బిలి, డిసెంబరు 31: ఊరూరా ఓటింగ్ యంత్రాల ప్రదర్శనా వాహనానికి (ఈవీఎం డిమాన్‌స్ట్రేషన్ వ్యాన్) ఆదివారం స్థానిక ఆర్డీవో సాయి శ్రీ జెండా ఊపి ప్రారంభించారు. బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో ఈ సంచార వాహనం తిరిగి ఓటింగ్ యంత్రాన్ని ఎలా వినియోగించి ఓటు వేయాలన్నదానిపై అవగాహన కల్పిస్తారని తహసీల్దారు డోల రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీలు రెడ్డి సాయికృష్ణ, గౌరీశంకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరు వృథా


కొటారుబిల్లి కూడలిలో వృథాగా పోతున్న తాగునీరు

గంట్యాడ: మండలంలోని బుడతనాపల్లి, కొటారుబిల్లి కూడలిలో తాగునీటి పైపులు మరమత్తులు కావడంతో నీరు వృథాగా పోతుంది. ముషిడిపల్లి వాటర్ పథకం ద్వారా సరఫార అవుతున్న పైపులైను కొటారుబిల్లి కూడలిలో మరమత్తులు కావడంతో నీరు వృదగా పోతుంది.బుడతనాపల్లికి తాగునీరు సరపరా చేస్తున్న పైపు లైను దెబ్బతినడంతో ఇక్కడ నీరు వృదా పోతుంది. వెంటనే అధికారులు స్పందించి పైపులైన్లు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కార్యకర్తలకు, నేతలకు అండగా ఉంటాం



ఎల్‌కోట: మాట్లాడుతున్న రాం ప్రసాద్, ఎస్‌కోటలో పూజలు చేస్తున్న లలితకుమారి

లక్కవరపుకోట, డిసెంబరు 31: నియోజకవర్గంలోని టీడీపీ-జనసేన కార్యకర్తలకు, నేతలకు కోళ్ల కుటుంబం అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సాయంత్రం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లలితకుమారితోపాటు రాంప్రసాద్ ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలకు కోళ్ల కుటుంబం నిరంతరం అండగా ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటుందని తెలిపారు. వంద రోజులు ఓపికపడితే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని తెలిపారు. కార్యకర్తల త్యాగాలను పార్టీ మరచిపోదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల మాజీ ఎంపీపీలు, జీడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుష్టపాలన నుంచి కాపాడు స్వామీ

శృంగవరపుకోట రూరల్, డిసెంబరు 31: ఈ రాష్ట్రప్రజలను ఈ దుష్టపాలన నుంచి కాపాడు అంటూ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సింహాద్రి అప్పన్నను వేడుకున్నారు. ఆదివారం సాయంత్రం మొండివీధిలో ఉన్న సింహాద్రి అప్పన్న గద్దెను దర్శించుకుని పూజలు చేశారు. నేడు జరగబోయే సింహాద్రి అప్పన్న ఉత్సవం విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో జీఎస్ నాయుడు, కొణదం మల్లేశ్వరరావు, కాపుగంటి వాసు, చెక్క కిరణ్, చెల్లయ్య మోపాడ చిన్నికృష్ణ తదితరులు వున్నారు.

మునిసిపల్ కార్మికుల నిరసన

నెల్లిమర్ల: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు రోజులుగా రిలే దీక్షలు చేపట్టిన మునిసిపల్ వర్కర్లు ఆదివారం అర్ధనగ్న ప్రదర్శనచేసి నిరసన తెలిపారు. జగన్మోహనరెడ్డి గతంలో హామీ ఇచ్చిన విధంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సర్వీసును రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలు జరపాలని వారు డిమాండ్ చేశారు.


నెల్లిమర్ల: అర్ధనగ్న ప్రదర్శన నిరసన తెలుపుతున్న మునిసిపల్ వర్కర్లు

వైఎస్ఆర్ విగ్రహానికి వినతిపత్రం

విజయనగరం దాసన్నపేట: సమ స్యలు పరిష్కరించా లని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న దశలవారీ నిరసన కార్యక్రమంలో భాగంగా ఆది వారం మున్సిపల్ కార్మికులు నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జగన్మోహన్‌రావు మాట్లాడుతూ, రాజశేఖరా మీరైనా చెప్పండి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు కె.సురేష్, టీవీ రమణ, బి.రమణ, రజనీ, రాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న యూనియన్ ప్రతినిధులు

లారీ బోల్తా.. త్రుటిలో తప్పిన ప్రమాదం


బోల్తాపడిన లారీ

సీతంపేట: మండలంలోని తురాయిపువలస మలుపు వద్ద శనివారం రాత్రి లారీ బోల్తాపడడంతో త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు.. వేంకటేశ్వరాలయం ఎదురుగా ఉన్న మలుపులో చత్తీస్‌ఘడ్ నుంచి విశాఖ వెళ్తున్న లారీ రహదారి పక్కన బోల్తాపడింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు పది మీటర్ల దూరంలో లారీ బోల్తాపడడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా తమకు ఈ విషయంపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని సీతంపేట ఎస్ఐ జగదీష్‌నాయుడు తెలిపారు.ఎవరికి ఎటువంటి గాయాలు తగలలేదని చెప్పారు.

నిలిచిన ఇసుక లారీ.. స్తంభించిన ట్రాఫిక్

● 3 కిలోమీటర్ల మేర బారులు తీరిన వాహనాలు


దారిపొడవునా నిలిచిపోయిన వాహనాలు

దత్తిరాజేరు: పెదమానాపురం రైల్వే గేటు వద్ద జాతీయ రహదారిపై ఆది వారం తెల్లవారుజామున ఇసుక లారీ నిలిచి పోవడంతో 3 కిలో మీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డా రు. విషయం తెలుసుకున్న పెదమానాపురం పోలీసులు జేసీబీ సహాయంతో లారీ లోంచి ఇసుకను తొలగించి లారీని పక్కకు నెట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు 3 గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. ఎప్పటికప్పుడు ఈ మానాపురం గేటు వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యల నుంచి గట్టెక్కించాలని ప్రజలు కోరుతున్నారు.

వరి పంట దగ్ధం

● సుమారు రూ.4లక్షలు ఆస్తి నష్టం


కాలిబూడిదైన వరి కుప్పలు

గరుగుబిల్లి: ఉద్దవోలు గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో సుమారు 8 ఎకరాలకు సంబంధించి పొలంలో వేసిన వరి కుప్పలు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామానికి చెందిన గిడిజాల సాంబమూర్తికి చెందిన పొలంలో కుప్పలు వేసిన సుమారు 5 ఎకరాల వరి పంట, అలాగే చీపురుపల్లి చినబాబుకు చెందిన 3 ఎకరాల వరి పంట కాలిబూడిదయ్యింది. బాధితులు అందజేసిన సమాచారం మేరకు పార్వతీపురం అగ్ని మాపకశాఖ అధికారులు వెంటనే బయలుదేరారు. అయితే ఆ పొలానికి వాహనం వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో వారు వెనుదిగిరారు. పంట మొత్తం బూడిద కావ డంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

వెంకన్నకు నవనీత అలంకారం

జామి, డిసెంబరు 31: మండలంలోని భీమసింగి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం స్వామివారికి ఆలయ అర్చకులు నవనీత అలంకారం చేశారు. వెంకటేశ్వర స్వామిని, భూదేవి.. శ్రీదేవిలకు వెన్నతో అలంకరించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జామి మండలం భీమసింగి కల్యాణ వేంకటేశ్వరస్వామికి నవనీత అలంకారం



పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలు

గరుగుబిల్లి: పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలు, ప్రకృతి వ్యవసాయ పాటలు, కథలు రూపకల్పన చేస్తున్నామని ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ కన్సల్టెంట్ డా.డి.పారినాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక జట్టు ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన రచయితల వర్క్‌షాప్‌కు ఆయన అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి నుంచి పొలంబడికి ప్రాజెక్టులో భాగంగా గత రెండు నెలలుగా పిల్లలకు అనువుగా, పలికేందుకు సులువుగా ఉండేలా ఆంగ్ల భాషలోకి పాఠాలను అనువాదం చేస్తున్నామని చెప్పారు. ప్రముఖ రచయిత, దర్శకులు, నటులు రౌతు వాసుదేవరావు మాట్లాడుతూ ఈ పాఠ్యాంశాలు అనువాదం చేయడం ద్వారా అన్ని ప్రాంతాల వారికి వ్యవసాయ విజ్ఞానం అందించవచ్చన్నారు. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత బెలగాం భీమేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, పర్యావరణం, తదితర పాఠ్యాంశాలపై జరుగుతున్న రచయితల వర్క్‌షాప్ ద్వారా నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రచయితలు కిలపత్తి దాలినాయుడు, అల్లువాడ కైలాసరావు, పక్కి రవీంద్రనాథ్, కన్సల్టెంట్ టి.శివాజీ, అనువాదకులు పూజిత, నవజీవన్, జట్టు ట్రస్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ వి.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి


నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ గౌరీశ్వరరావు

దాసన్నపేట, డిసెంబరు 31: జిల్లాలోని శిష్ట కరణాలు నూతన సంవత్సరంలో ఐక్యతతో ముందుకు సాగాలని జిల్లా శిష్ట కరణ అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావు అన్నారు. ఆదివారం గుంటూరు వారి వీధిలోని బృందావన్ అపార్టుమెంట్‌లో ఐక్యత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపీ గౌరీశ్వరరావు మాట్లాడుతూ శిష్ట కరణాలు అందరూ ఒకే తాటిపై ఉండి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ఐక్యతతో ముందుకు సాగుదాం అన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలన్నారు. ఓబీసీ సా ధించేవరకు పోరాటాన్ని కొనసాగిద్దామన్నారు. కార్యక్రమంలో శిష్ట కరణ సంఘ ప్రతినిధులు బగ్గాం సుధాకర్ పట్నాయక్, వి.వెంకటేష్, ప్రభాస్‌కుమార్, ఏటీ వరప్రసాద్, బలివాడ వెంకటరమణారావు, సంజీవరావు, తిరుపతిరావు, ధనుంజ యరావు, త్రినాథ్ ప్రసాద్, గరివిడి, చీపురుపల్లి, నెల్లిమర్ల, బొబ్బిలి, గంట్యాడ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక


పూర్వ విద్యార్థులంతా కలిసిన దృశ్యం

పాలకొండ (వీరఘట్టం): వీరఘట్టం మండలంలోని విక్రంపురంలో 1997 పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వేర్వేరు ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా ఒక్కచోటికి చేరి సందడిగా గడిపారు.ఈసందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అందర్నీ ఒక చోటికి చేర్చడంలో కృషిచేసిన వారాడ ప్రవీణ్, మాచర్ల అనీల్‌బాబు, తూముల మధులను వారంతా అభినందించారు.

ఆటలాడుతూ నిరసన

- 20వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె
- డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం ఉధృతం
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారంతో 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శిబిరం వద్ద వివిధ ఆటలాడుతూ నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి బృందం)


గజపతినగరం: కబడ్డీ ఆడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


సీతానగరం: మద్దతు తెలుపుతున్న బోనెల విజయచంద్ర


ఎస్.కోట: ఖోఖో ఆడుతున్న అంగన్‌వాడీలు


జామిలో కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు


గరుగుబిల్లి: కోలాటం ఆడుతున్న అంగన్‌వాడీలు


గుమ్మలక్ష్మీపురం: ఆట పాటలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


కురుపాంలో..


కొత్తవలస: కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు

హక్కుల కోసం పోరాడుదాం

- జిల్లా సదస్సులో గిరిజన సంఘాల నాయకులు

బెలగాం: గిరిపుత్రుల హక్కుల కోసం విస్తృత పోరాటాలు చేయాలని గిరిజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పార్వతీపురంలోని గిరిజన్ భవనంలో జిల్లా గిరిజన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ రద్దు చేయడంతో జనాభా ప్రకారం సబ్ ప్లాన్ నిధులు వచ్చే అవకాశం లేదన్నారు. దీంతో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ముప్పు పొంచి ఉందని తెలిపారు. అటవీ సంరక్షణ చట్టం పేరుతో అడవి నుంచి ఆదివాసీలను వెళ్లగొట్టే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐటీడీఏలను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ పరిరక్షణకు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి, గిరిజన సంఘాల నాయకులు పాలక రంజిత్, ముత్యాలు, సాయిబాబు, భగవాన్ పాల్గొన్నారు.


సదస్సుకు హాజరైన గిరిజన సంఘాల నాయకులు

దౌర్జన్యం అప్రజాస్వామికం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: అధికార పక్షానికి సంఖ్యాబలం ఉందని ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరైన పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ 8వ వార్డు కౌన్సిలర్‌పై వైసీపీ 25వ వార్డు కౌన్సిలర్ దాడి చేయడం అప్రజాస్వామ్యమని, తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసులు కూడా ఇరువైపులా కేసులు పెట్టి సమస్యను జటిలం చేశారన్నారు. కులాల మధ్య చిచ్చు లేకుండా సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, టీడీపీ సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణరావు, గుంట్రెడ్డి రవి, బడే గౌరినాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జగదీష్


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కౌన్సిలర్‌పై దాడిని ఖండిస్తున్నాం

సీతానగరం: పార్వతీపురం మున్సిపాలిటీలో టీడీపీ కౌన్సిలర్ నారాయణరావుపై వైసీపీ కౌన్సిలర్, మరికొంత మంది భౌతిక దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ మండల కార్యదర్శి రౌతు వేణుగోపాలనాయుడు అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. అధికార పార్టీ అండతో ఇలాంటి దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా'

సాలూరు రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకు వెళ్తానని ఉపముఖ్యమంత్రి రాజన్నదొర తెలిపారు. సాలూరులోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంలో తాను ముందుంటానన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 పీఆర్సీ వేసిన సందర్భంగా మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటన విషయమై సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, ఇందుపూరి గున్నరాజు, మెయిద కృష్ణారావు, తవిటినాయుడు, విజయ్, సూర్యనారాయణ, అప్పలనాయుడు, రవి పాల్గొన్నారు.

'హిందువుల కల నెరవేరుతోంది'

బెలగాం: అయోధ్యలో జనవరి 22న ప్రారంభం కాబోతున్న రామమందిరంతో 500 ఏళ్ల హిందువుల కల నెరవేరబోతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జనవరి 22న హిందువులంతా ఐదు దీపాలు వెలగించాలని కోరారు. ప్రతి గ్రామానికి రామమందిరం అక్షింతలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

సాలూరు: జిల్లాలో ఉత్తమమైన విద్యాసంస్థలు లేకపోవటం దురదృష్టకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా సహకార కార్యదర్శి టి.అఖిల్ అన్నారు. పట్టణంలోని బంగారమ్మపేట పోస్టుమెట్రిక్ హాస్టల్‌లో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 70 వేలమంది విద్యార్థులు ఉన్న జిల్లాలో మంచి విద్యా సంస్థలు లేకపోవటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వరుణ్, శంకర్, ఉమా, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వర నీరాజనం గానసభ

పార్వతీపురం టౌన్: అమర గాయకులు ఘంటసాల, ఎస్పీ బాలు ఆలపించిన గీతాలతో సోమవారం సాయంత్రం స్థానిక శ్రీకాంత్ హోటల్‌లో స్వర నీరాజనం పేరిట గానసభ నిర్వహిస్తున్నట్టు వ్యవస్థాపక అధ్యక్షుడు డి.జమ్మరాజు తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక విలేకర్లతో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌ల శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ గానసభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

అచ్చెన్నను కలిసిన విప్లవకుమార్

కురుపాం: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మంగళగిరిలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసినట్టు పార్టీ కురుపాం నియోజకవర్గం నాయకుడు ఆరిక విప్లవకుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కురుపాం నియోజకవర్గం నుంచి అంసెబ్లీకి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి టికెట్ ఇప్పించాలని కోరానని చెప్పారు. ఈసందర్భంగా తన బయోడేటా అందజేశానని తెలిపారు.


అచ్చెన్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విప్లవకుమార్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


కేక్ కట్ చేస్తున్న జయకృష్ణ

పాలకొండ: పాలకొండలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ పాల్గొని, కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన అవసరం

సీతంపేట: దిశా యాప్‌పై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని దిశ ఎస్ఐ లావణ్య స్పష్టంచేశారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ అడ్వంచర్ పార్క్‌లో పలువురు మహిళలను కలిసి, దిశయాప్‌పై అవగాహన కల్పించారు.